The Management, Staff & Students

# Congratulate

# Mr. G. R. MADHUSUDHAN

## 2012 Passed out from Dept. of E.C.E.,

## Alumni of N.B.K.R.I.S.T.



### 2016 గ్రూప్1 తుది ఫలితాలు విడుదల

**వెబ్‌సైట్లో జాబితా ఉంచిన కమిషన్**

**సాక్షి, అమరావతి:** గ్రూప్1-2016 తుది ఫలితాలను ఏపీపీఎస్సీ శుక్రవారం విడుదల చేసింది. రాష్ట్రంలోని 78 గ్రూప్1 పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పరీక్షలో మెయిన్స్, ఇంటర్వ్యూల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కుల వివరాలను కమిషన్ తన వెబ్‌సైట్లో పొందుపరిచింది. ఈ గ్రూప్-1 మెయిన్స్‌కు 2,392 మంది హాజరయ్యారు. అనంతరం రోస్టర్ రిజర్వేషన్ తదితరాలను అనుసరించి వీరినుంచి ఒక్కో పోస్టుకు ఇద్దరేసి చొప్పున అభ్యర్థులను మౌఖిక పరీక్షకు ఎంపిక చేసింది. మొత్తం 156 మందికి గాను 151 మంది అర్హులయ్యారు. వారికి ఈనెల 12 నుంచి 23 వరకు కమిషన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. www.psc.ap.gov.in వెబ్‌సైట్లో మార్కులను జాబితా పొందవచ్చు. కాగా, గ్రూప్-2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల్లో కంప్యూటర్ నైపుణ్యత అవసరమైన పోస్టులకు సంబంధించిన వారికి ఏప్రిల్ 2న సంబంధిత పరీక్ష నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కమిషన్ ఆయా అభ్యర్థులకు పరీక్ష సమయాన్ని నిర్దేశిస్తూ షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం 203 మందికి ఈ పరీక్ష నిర్వహించనున్నారు.



**మధుసూదన్‌కు స్వీట్లు తినిపిస్తోన్న తల్లిదండ్రులు**

### తండ్రి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్.. కొడుకు డిప్యూటీ కలెక్టర్

**తిరుపతి మంగళం:** గ్రూప్-1 ఫలితాల్లో తిరుపతి యువకుడు గజ్జెల రామచంద్ర మధుసూదన్ (హాల్ టికెట్ 361303161) రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. మధుసూదన్ తండ్రి గజ్జెల రామచంద్రయ్య తిరుపతి అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మధుసూదన్ బీటెక్ చదివి గ్రూప్-1కి ప్రిపేరయ్యి.. డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు అర్హత సాధించాడు. తొలి ప్రయత్నంలోనే ఈ పోస్టును కైవసం చేసుకున్నాడు.

**on securing State II Rank in Group-I Services and opting as Deputy Collector.**

